అధికారి పేరెక్కడ?



దండేపల్లి: ప్రభుత్వ కార్యాలయాల వద్ద సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటుంది. దానిపై ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజాసమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు ఉంటాయి. కానీ దండేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద గల సమాచార హక్కు చట్టం బోర్డుపై, సమాచార, సహాయ సమాచార, అప్పిలేట్ అధికారుల పేర్లకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. దీంతో సమాచార హక్కు చట్టం 2005ద్వారా సమాచారం కోరే వారు ఎవరి పేరున దరఖాస్తు చేసుకోవాలని సందేహిస్తున్నారు. ఇక్కడి అధికారుల తీరును చూస్తే, సహ చట్టానికి తూట్లు పొడిచినట్టుగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి, బోర్డుపై ప్రజా సమాచార అధికారుల పేర్లు రాయించాలని పలువురు కోరుతున్నారు.

ఇంకా పాత జిల్లా పేరేనా?

దండేపల్లి: కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా, ఇంకా కొన్ని కార్యాలయాల బోర్డులపై పాత జిల్లా ఆదిలాబాద్ పేరే కనిపిస్తోంది. దండేపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ మండల సమాఖ్య కార్యాలయం బోర్డుపై జిల్లా పేరు మార్చలేదు. కార్యాలయ సిబ్బంది ఇప్పటికైనా గమనించి, బోర్డుపై గల పాత జిల్లా పేరు తొలగించి ప్రస్తుత జిల్లా పేరు రాయించాలని పలువురు అంటున్నారు.



నత్తనడకన వైకుంఠధామం పనులు..!



దండేపల్లి: దహన సంస్కారాలు నిర్వహించేందుకు గ్రామాల్లో ప్రజలు పడే ఇబ్బందులు తీర్చేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. దీంతో చాలా గ్రామాల్లో వీటి నిర్మాణాలు పూర్తయినప్పటికీ, దండేపల్లి మండలంలోని ద్వారకలో రూ.12.6 లక్షలతో నిర్మిస్తున్న వైకుంఠ ధామం నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ నిర్మాణం పనులు పూర్తికాలేదు. దీంతో ఇక్కడి ప్రజలు ఎప్పటి లాగే చనిపోయిన వారికి గోదావరి ఒడ్డున దహన సంస్కారాలు నిర్వహిస్తూ ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఏఈఈ తివారిని సంప్రదించగా పనులు దాదాపు 80శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు పదే పదే చెబుతున్నాను. పనులు త్వరగా పూర్తిచేయించేలా చర్యలు తీసుకుంటా అని చెప్పారు.

క్లుప్తంగా

క్రికెట్ టోర్నీ విజేత గ్రీన్ టీం



విజేతలకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో దుర్గం లింగయ్య, శ్రీలీల ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు ధర్మయ్య, లక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గ్రీన్ టీం విజేతగా నిలిచింది. విజేతకు రూ.10వేలు, రన్నరప్‌గా నిలిచిన వైట్ టీంకు రూ.5వేల బహుమతులు అందించారు.

నాసిరకం పనులపై నిరసన



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

వేమనపల్లి: మండల కేంద్రంలోని పుష్కర వీధిలో చేపడుతున్న సిమెంట్ రోడ్డు పనులు నాసిరకంగా చేపడుతున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు బైస మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పట్టించుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. సిమెంట్ తగిన మోతాదులో వాడకపోవడంతో రోడ్డు తక్కువ కాలంలోనే పగుళ్లు తేలే అవకాశం ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఏడు ఇంచుల మందం ఉండాలి కాని ఐదు, ఆరు ఇంచులు మాత్రమే వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై వాటర్ క్యూరింగ్ చేయకపోవడంతో స్థానికులే ఇళ్ల ముందు నీళ్లు పట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గణపురం సంతోష్, బీసీ మోర్చ అధ్యక్షుడు కుబిడె అంజన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు రౌతు సుధాకర్, నాయకులు వేల్పుల రవి, కొండ్ర విలాస్, వెంకటేషం, శంకర్, మల్లేష్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

'దేశభక్తికి మారుపేరు ఎన్‌సీసీ'



ప్రశ్నపత్రాలు విడుదల చేస్తున్న ఎన్‌సీసీ అధికారి

జన్నారం: దేశభక్తి, క్రమ శిక్షణకు మారు పేరు ఎన్‌సీసీ అని ఎన్‌సీసీలో చేరేందుకు విద్యార్థులు ముందుకు రావాలని ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్ష పత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సీసీలో ఏ సర్టిఫికేట్ పొందిన వారికి ఉద్యోగంలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. దేశ సేవ కోసం ఎన్‌సీసీ క్యాడెట్లు ముందుండాలని సూచించారు. ఎన్‌సీసీలో చేరిన ఎందరో విద్యార్థులు ఆర్మీ, పోలీసు ఉద్యోగాల్లో చేరి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొండు జనార్దన్, ఎన్‌సీసీ అధికారులు స్వరూపరాణి, వినోద్‌కుమార్, రాజేశ్వరి, ఆర్మీ హవల్దార్‌లు పంకజ సింగ్, దీపక్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.15
పచ్చిమిర్చి	50
చిక్కుడు కాయ	50
బీరకాయ	90
వంకాయ	50
కాకరకాయ	60
బెండకాయ	40
అలసంద	40
దొండకాయ	70
సొరకాయ	20
ఆకుగోబి	60
పూగోబి	70
క్యారెట్	50
క్యాప్సికం	90
పాలకూర	40
తోటకూర	40
ములక్కాయ	120

- మంచిర్యాలఅగ్రికల్చర్





హోమాలు కాలుస్తున్న భక్తులు



జాతరకు హాజరైన భక్తులు

భక్తిశ్రద్ధలతో హోమం

జన్నారం: మండలంలోని కలమడుగు శ్రీ నరనారాయణ స్వామి 38వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజు ఆదివారం భక్తులు యజ్ఞాలు కాల్చారు. ఆలయ పూజారి కాకర నర్సయ్య, రాజనరేంద్ర శర్మ ఆధ్వర్యంలో 27జంటలు హోమాల్లో పాల్గొన్నారు. నరనారాయణ స్వామి నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. గీత ధర్మ ప్రచార కేంద్రం పూజారి శ్రీ హరి మౌన స్వామి కార్యక్రమానికి హాజరు కాగా, కలమడుగుతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అగ్గి మల్లన్న దేవుడికి యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కార్తిక్‌రావు, ఉప సర్పంచ్ రాజగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్ కుమార్, కమిటీ సభ్యులు కిషన్‌గౌడ్, అంజగౌడ్, శంకరయ్య, బొంతల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఇంటింటా ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని వేంపల్లిలో ఆదివారం లక్సెట్టిపేట త్రైత సిద్ధాంతం -ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు. గ్రంథాలను చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకుని ధర్మస్థాపనకు పాటుపడాలని సూచించారు. ప్రజల్లో అసమానతలను తొలగిస్తూ సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని చెబుతూ దైవభక్తిని చాటేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రచారంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి లక్సెట్టిపేట కమిటీ అధ్యక్షుడు రాజు, సభ్యులు నాగిరెడ్డి, రమేశ్, మహేశ్, అనుతేజ్, రవళి, స్వాతి, ఉమాభాయ్, సాహిత్ పాల్గొన్నారు.



గ్రంథ పరిచయంలో పాల్గొన్న సభ్యులు

ఆధ్యాత్మికం

సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం

భీమిని: కన్నెపల్లి మండలంలోని ముత్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమైంది. కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి, దహెగాం మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతర మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

పరిమళించిన మానవత్వం

- ప్రమాదంలో గాయపడి మంచంపట్టిన వ్యక్తికి చేయూత

తాండూర్: రోడ్డు ప్రమాదానికి గురై బలమైన గాయాలతో మంచం పట్టిన ఓ వ్యక్తికి చికిత్స కోసం మానవత్వంతో కొందరు యువకులు ఆర్థికసాయం అందించి ఉదారత చాటుకున్నారు. మండలకేంద్రంలోని ఐబీకి చెందిన ఓరుగంటి దిలీప్ అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న ఆయనకు యువ భారత్ శక్తి ఫౌండేషన్ నిర్వాహకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సోషల్ మీడియా ద్వారా తోచిన రీతిలో విరాళాలు సేకరించారు. ఆ తీరుగా వసూలైన రూ.21వేలను ఆదివారం దిలీప్ ఇంటికి వెళ్లి యువభారత్ శక్తి ఫౌండేషన్ తాండూర్ మండల ఇన్‌చార్జి రోషన్, చౌటపల్లి ఇన్‌చార్జి రాకేష్, బోయపల్లి బోర్డు ఇన్‌చార్జి వెంకటేష్, జ్ఞానేశ్వర్ నగదు రూపంలో అందజేశారు. తనకు ఆర్థిక సాయం అందించిన ఫౌండేషన్ నిర్వాహకులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థికసాయం అందిస్తున్న యువకులు

స్నేహితుల ఔదార్యం

కాసిపేట: మండలంలోని సోమగూడం(కె) గ్రామానికి చెందిన బోగె రాజశేఖర్ గత నెల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో తనతో పాటు పదో తరగతి కలిసి చదువుకున్న కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. రూ.32 వేలు అందించి ఔదార్యం చాటుకున్నారు. మృతుడి కుమార్తెకు సేకరించిన రూ.32వేలు పోస్టాఫీస్‌లో సుకన్య పథకంలో చేర్పి ఖాతాను పోస్టుమాస్టర్ భూమయ్య ద్వారా మృతుడి భార్య, కుమార్తెకు అందజేశారు. కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి కృషి



స్థలం పరిశీలిస్తున్న చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్

నస్పూర్: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తమ జీవనోపాధిని కోల్పోతున్న బాధితులకు అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ తెలిపారు. పట్టణ పరిధిలోని తోళ్లవాగు నుంచి శ్రీరాంపూర్ వరకు చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న టేలాలు, రేకుల షెడ్లు కోల్పోయిన వారి స్థలాలను బాధితులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. బాధితుల సమస్యలను సింగరేణి ఏరియా జీఎం సంజీవరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయించడానికి కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.

శిథిలావస్థలో ఆట వస్తువులు

అటెన్షన్ ప్లీజ్..



భీమారం: మండల కేంద్రంలోని జోడువాగుల వద్ద అటవీశాఖ పదేళ్ల క్రితం దాదాపు 10ఎకరాల్లో స్థలం చదును చేసి (కార్తీకవనం) పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ ఆట వస్తువులు శిథిలావస్థకు చేరాయి. సంబంధిత అధికారులు స్పందించి ఆట వస్తువులను బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సంబంధిత అధికారి : రామకృష్ణ సర్కార్ ఫారెస్ట్‌సెక్షన్ ఫోన్ నంబర్ : 95509 91984

రామగిరి, సింగరేణి ప్యాసింజర్ రైళ్లు ఆపాలి



వివేక్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మందమర్రిరూరల్: మందమర్రి రైల్వేస్టేషన్‌లో సింగరేణి, రామగిరి ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్‌కు ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, స్థానిక ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైళ్లను నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆరుముల్ల పోశం, రంజిత్, లక్ష్మ ణ్, ఆటో డ్రైవర్లు, పట్టణ ప్రజలు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి బోడ జనార్దన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం మాలమహానాడు క్యాలెండర్‌ను జిల్లా మాలమహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మాలలు ఐక్యంగా ఉండాలని, మాలబిడ్డలు ఉన్నత చదువులు చదవాలని, అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సొత్కు సంజీవరావు, మాలమహానాడు నాయకులు ముంతమాల పుల్లయ్య, తొగరు సుధాకర్, సుధమల్ల హరికృష్ణ, జయరావు, మేకల సరోజ, చిప్పరి రాజమల్లయ్య, నాగుల గోపాల్, పొట్ట మధుకర్, జూపాక సుధీర్, పాల్తెపు శంకర్, సోగాల కిష్ట య్య, ఆయా మండలాల మాలమహానాడు అధ్యక్షులు, కార్యదర్శులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

సైకిల్ పంపిణీ

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని భూలక్ష్మికి గ్రామానికి చెందిన ఓ వాట్సాప్ గ్రూప్ సభ్యులు సైకిల్‌ను పంపిణీ చేశారు. గ్రామంలోని పాఠశాలకు రావడానికి సుమారు రెండు కిలోమీటర్ల నుంచి నడుచుకుంటూ వస్తుందని, కొన్ని సందర్భాల్లో పాఠశాలకు రావడంలేదన్నారు. దీంతో సభ్యులు సైకిల్‌ను అందజేసినట్లు తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటూ పర్యటన



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 5వ వార్డు మజీద్‌వాడలో ఆదివారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పర్యటించి ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూనే, కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

నియామకం

ఆర్‌ఎంపీ, పీఎంపీ కార్యవర్గం



నస్పూర్: పట్టణ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘం భవనంలో ఎన్నుకున్నారు. ఏరియా అధ్యక్షుడిగా కే సధానందం, ఉపాధ్యక్షుడిగా డి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి యుగేందర్, సహాయ కార్యదర్శిగా సీహెచ్ వీరేశం, కోశాధికారిగా డి సధానందం, కార్యవర్గ సభ్యులుగా ఎం రమేశ్, ఎస్ రాజేశం, ఎం చక్రపాణి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజమొగిళి, గౌరవ అధ్యక్షుడు ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఎస్ సధానందం పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

ఆరె కుల సంఘం కమిటీ ఎన్నిక

భీమిని: కన్నెపల్లి మండలంలోని లింగాల గ్రామపంచాయతీలో ఆరె కుల సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లింగాల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఒడిల్లా ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్‌ను ఎన్నుకున్నారు.

సమాచారం

రేపు వేలాలలో వేలం

జైపూర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 18న నిర్వహించే వేలాల మల్లన్నస్వామి జాతర సందర్భంగా ఈ నెల 7న గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాహనాల పార్కింగ్, కొబ్బరి కాయల విక్రయం, బోల్‌పేలాలు, లడ్డూప్రసాదం విక్రయం, కొబ్బరిముక్కల సేకరణపై వేలం నిర్వహించనున్నట్లు ఎంపీవో అనిల్‌కుమార్, ఆలయ ఈవో రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే జాతరకు సంబంధించి గ్రామ పంచాయతీ ద్వారా భక్తులకు కల్పించే సౌకర్యాల నిమిత్తం వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు వాహనాల పార్కింగ్‌కు, కొబ్బరి కాయల విక్రయానికి రూ.10వేల ధరావత్తు, బోల్‌పేలాల విక్రయానికి రూ.5వేలు, లడ్డూప్రసాదం విక్రయానికి రూ.20వేలు, కొబ్బరిముక్కల సేకరణకు రూ.10వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

సంత్ రవిదాస్ జయంతి

మంచిర్యాలటౌన్: బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పత్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కాసిపేట శివాజీ హాజరుకాగా, పట్టణ అధ్యక్షుడు ఆర్నకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకన్న దేవరకొండ, పానుగంటి మధు, మిట్టపల్లి మొగిలి, నాగుల రాజన్న, వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, పట్టి వెంకటకృష్ణ, దుగ్నే సాయికృష్ణ, పవన్, కొండ వెంకటేశ్, మహేందర్ పాల్గొన్నారు.



అభ్యాస పాఠశాలకు బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ అవార్డు

మంచిర్యాలఅర్బన్: స్థానిక అభ్యాస పాఠశాలకు బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2023అవార్డు లభించింది. బ్లూ బెర్రి ఇంటర్నేషనల్ గ్రూప్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రీనియర్‌షిప్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్మదాబాద్‌లో నిర్వహించిన టాప్ ఎడ్యుకేటర్స్ ఎక్స్‌లెన్సీ అవార్డు 2023గాను ఈ అవా ర్డును అందుకున్నారు. బ్లూబెర్రీ ఇంటర్నేషన్ సంస్థ అధ్యక్షుడు అశ్వని సింగ్ రాథోర్ చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధాతి బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్